ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -174 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 1 అక్టోబర్ 2025

# త్వరలోనే నిజానిజాలు

## నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

: టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి



2లో.

# గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్

ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ

హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల

తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక

గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ

ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు



2లో.

# ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

## : నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



- గత ప్రభుత్వం ట్రూ అప్ బాదితే, మేం ట్రూ డౌన్‌తో తగ్గిస్తున్నామన్న చంద్రబాబు
- విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నిర్వహణపై వివరించాలన్న సీఎం
- ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీ
- సూపర్ సిక్స్ ను ప్రజలు ఓన్ చేసుకునేలా చూడాలని సూచన
- కూటమి పార్టీలు మరింత బలపడాలని నేతలకు పిలుపు

అమరావతి, **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమర్థ, అసమర్థ పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై మాట్లాడారు. మిగతా 2లో...



# పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

ఢిల్లీ **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మిగతా 2లో...

# దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

## విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

## కియా ప్రతినధులతో మంత్రుల బృందం భేటీ

అమరావతి, **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారుమిగతా 2లో...



# ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్



2లో.

ఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డు సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరు

ఏపీలో ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

అవసరమైన భూమి, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ

సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తామని వెల్లడి

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు



2లో.

# దేశం గర్వపడేలా ఆడావు

## తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

## సీఎంకు బ్యాట్‌ను బహుకరించిన క్రికెటర్

హైదరాబాద్, **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
ఆసియా కప్ 2025 ఫైనల్లో వీరోచిత ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందించిన తెలుగు తేజం తిలక్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తిలక్ వర్మ, కోచ్ సలామ్ బయాచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసిన సీఎం తిలక్ వర్మను సత్కరించారు. క్రికెట్ బ్యాట్, తన జెర్సీ సహా క్యాప్‌ను ముఖ్యమంత్రికి తిలక్ వర్మ బహుకరించాడు. తిలక్ వర్మ బహుకరించిన బ్యాట్‌తో రేవంత్ రెడ్డి తన కార్యాలయంలోనే షాడో బ్యాటింగ్ చేసి అలరించారు. మిగతా 2లో...



# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ



2లో.

# త్వరలోనే నిజానిజాలు

**చెన్నై:అమరావతి, సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

## ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

**(మొదటి పేజి తరువాయి)**

గత ప్రభుత్వం 'ట్రూ అప్' ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం 'ట్రూ డౌన్' పేరుతో ఛార్జీలను తగ్గిస్తోందని చంద్రబాబు తెలిపారు. పీక్ అవర్స్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించడం వల్లే తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. సౌర, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర ఇంధన వనరులపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు.

పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు. ఈ తేడాను ప్రజలు గమనించేలా చేయాలన్నారు."సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి, వారు ఈ పథకాలను ఓన్ చేసుకునేలా చూడాలి. పార్టీ నేతలు, కార్యకర్తల వ్యవహార శైలి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి," అని చంద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు అందించే పథకం వంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వైపు నిలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, కూటమికి లభించిన అద్భుత విజయాన్ని నిలబెట్టుకుంటూ పార్టీలను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

## దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

**.(మొదటి పేజి తరువాయి)**

సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

## చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

### 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం

అమరావతి **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.

**హమాస్‌కు ట్రంప్, నెతన్యాహు హెచ్చరిక**

ఈ ప్రణాళికను హమాస్ అంగీకరిస్తే యుద్ధం ముగిసి, బందీలు విడుదలవుతారని ట్రంప్ తెలిపారు. "హమాస్ ఈ ఒప్పందాన్ని చేసుకోవాలని కోరుకుంటున్నట్టు నాకు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరిస్తే, వారిని అంతం చేసేందుకు ఇజ్రాయెల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా పునరుద్ఘాటించారు. తమ యుద్ధ లక్ష్యాలను సాధించేలా ఈ ప్లాన్ ఉందని, హమాస్ ఒప్పుకోకపోతే పని పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పూర్వోదయ పథకం కింద
# ఏపీకి నిధులు కేటాయించండి

**ఢిల్లీ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం







కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్

**ఢిల్లీ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్... ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. ఏపీలో ఎయిర్ బస్ సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని లోకేశ్ వెల్లడించారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్ పోర్టులు,






పోర్టులతో అనుసంధానంపై వారికి భరోసా ఇచ్చారు. వేగవంతమైన అనుమతులతో సహా అన్ని సదుపాయాలను సింగిల్ విండో ద్వారా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్ బస్ కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా హాజరయ్యారు.

# దేశం గర్వపడేలా ఆడావు

**(మొదటి పేజి తరువాయి)**

ఆసియా కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశం గర్వపడే ఇన్నింగ్స్ ఆడావని తిలక్ వర్మను రేవంత్ రెడ్డి అభినందించారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ శివసేనా రెడ్డి, శాట్జ్ ఎండీ సోనిబాలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్రీడాభివృద్ధిలో భాగం కావాలి**

ఆసియా కప్ ఫైనల్లో ఎంతో ఒత్తిడిలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తిలక్ వర్మ.. ఛేదనలో ఒత్తిడిని జయిస్తూ సాధించిన ఇన్నింగ్స్ విశేషాలను సీఎం రేవంత్ రెడ్డితో పంచుకున్నాడు. తెలంగాణ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా తిలక్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ' తెలంగాణను దేశంలో నం.1 స్పోర్ట్స్ హబ్‌గా రూపుదిద్దాలి. అందుకు ఇప్పటికే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశాం. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనల చేయటంతో పాటు ఆలోచనలను స్పోర్ట్స్ హబ్‌తో పంచుకోవాలి. క్రీడాశాఖ మంత్రి శ్రీహరి మాజీ రంజీ క్రికెటర్. శాట్జ్ చైర్మెన్ యువజన నాయకుడు, ఔత్సాహిక క్రీడాకారుడు. స్పోర్ట్స్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు యంగ్ టీమ్ పట్టుదలతో పని చేస్తోంది. ఈ ప్రయాణంలో నువ్వు కూడా భాగం కావాలి' అని తిలక్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఎన్నికల కోడ్ ఉందని..!**

భారత జట్టు ఆసియా కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతితో పాటు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ప్రకటిస్తుందని అందరూ అనుకున్నారు. స్థానిక




సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో నగదు ప్రోత్సాహకం, ప్రభుత్వ ఉద్యోగంపై ఎటువంటి ప్రకటన చేయలేదని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత తిలక్ వర్మకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

### ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన
### హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

హైదరాబాద్ **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు




పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
మంగళవారం 30 సెప్టెంబర్ 2025

## మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన అనంత





**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో గల నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం కార్పొరేటర్ శేఖర్ బాబు, బిందుప్రియా దంపతులు మున్సిపల్ కార్మికులకు అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బూత్ కమిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ, క్రిస్టియన్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, భూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు ఆసీఫ్, నాయకులు పాటిల్ తిమ్మారెడ్డి, రఘునాథ్ గౌడ్, శేఖర్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## తేలిక వర్షానికే కడివెల్ల ఎస్సీ కాలనీ జలమయం

### - ఇబ్బందికరంగా మారిన రోడ్డు

-అంగన్వాడి స్కూల్ లకు చిన్నారులను పంపించ లేని తల్లిదండ్రులు

-అధ్వాన రోడ్డు - చదువుకు దూరం అవుతున్నా చిన్నారులు

- తక్షణమే రోడ్డు వేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 30,(రిపబ్లిక్ న్యూస్) :**ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు యం సి గిడ్డయ్య ఎమ్మార్పీఎస్ మరియు పందికోన ఈరన్న దళిత నాయకులు ఈ సందర్భంగా వీరిద్దరూ మొదటగా ఎమ్మిగనూరు మండలం కడివేళ్ల గ్రామం ఎస్సీ కాలనీలో చిగురుపాటి వర్షానికే జలమయం అయినటువంటి ఎస్సీ కాలనీ రోడ్లను పరిశీలించిన ఎమ్మార్పీఎస్ నాయకులు యం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న తదనంతరం వీరిద్దరూ మాట్లాడుతూ.. ఈ కాలనీ నుండి వయా గంజిల్ల కు వెళ్లేటటువంటి రోడ్డు ఈ రోడ్డుపైనే రైతులు తమ పంట పొలాలకు వెళ్లి వస్తూ ఉంటారు దీంతోపాటు చిన్నారులు అక్కడ ఉన్నటువంటి అంగన్వాడి నెంబర్ మూడు స్కూల్ లకు ఈ రోడ్డుపైనే వెళ్ళొస్తుంటారు అయితే ఈ అకాల వర్షంతో ఇది చిన్నారులు ఇటు రైతులు అందరూ కూడా ఈ జలమైన రోడ్లపై ప్రయాణం సాగించాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. ఈ యొక్క వర్షపు నీటికి పాములు తేళ్లు కూడా ఇండ్ల లోనికి వస్తున్నటువంటి వైనం. కాబట్టి తక్షణమే ఎమ్మిగనూరు మండల రెవెన్యూ ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి , గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి ఈ రోడ్డుకి యుద్ధ ప్రాతిపదికన గ్రావెల్ ని వేయించి. తదనంతరం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నుండి డిమాండ్ చేస్తున్నామని ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు ఎంసి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న దళిత నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కడివేళ్ల ఎస్ సి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం నందు దుర్గాష్టమి సందర్భంగా పామిడి క్షత్రియ భావసార సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పామిడి పట్టణం నందు ప్రసిద్ధి గాంచిన అంబా భవాని దేవాలయం నందు దేవీ నవరాత్రి దసరా ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ భావసార క్షత్రియ సోదరులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈరోజు దేవి నవరాత్రులు ఎనిమిదవ రోజు సందర్భంగా అమ్మవారి దుర్గా దేవి దర్శన రూపాన్ని దర్శించుకోవడం చాలా సంతోషకరమని ఎంతో భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు జరుపుకుంటున్న వారందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పామిడి భావసార క్షత్రియ సోదరులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ దుర్గా దేవిగా ఉమాదేవి అమ్మవారు





**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 30,( రిపబ్లిక్ న్యూస్):-** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఓంకార క్షేత్రానికి తరలివచ్చి స్వామి,అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం ఉమాదేవి అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి, మృగపాణిలు అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరణ చేశారు.అనంతరం రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో అల్లే చెన్నారెడ్డి, భక్తులు, పాల్గొని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు వసతి సదుపాయాలు కల్పించారు. భక్తుల పూజల అనంతరం కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

# డిజిటల్ డైరీ మాకు శ్రీరామ రక్ష...!

**మీ అందరి పట్ల పాశుపతాస్త్రంగా పని చేస్తుంది!**

**రూరల్ మండలంలో ఇళ్ల నిర్మాణాలు జరగకుండా ఆపింది పరిటాల సునీత!**

**ఒక్కో ఇంటిపై ఆ ఎమ్మెల్యే (అనంతపురం)కు పది వేలు, ఈ ఎమ్మెల్యే (రాప్తాడు)కు పది వేలు ఇవ్వాలంట!**

**మీ నాయన గంటా. మీ జేజినాయన ముడులు ఏమైనా ఇచ్చారా?**

**బాలకృష్ణ స్త్రీలంటే గౌరవం లేని వ్యక్తి...**

**డిజిటల్ డైరీ క్యూఆర్‌కోడ్ స్కానర్ ఆవిష్కరణలో**

**రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**



**అనంతపురం(ప్రతినిధి), సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న డిజిటల్ డైరీ మాకు శ్రీరామరక్ష అయితే ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురి చేస్తున్న ఎంఎల్ఎలు, అధికారులకు పాశుపతాస్త్రంగా పని చేస్తుందని రాప్తాడు మాజి ఎంఎల్ఎ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో డిజిటల్ డైరీ క్యూ ఆర్ కోడ్ స్కానర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డిజిటల్ డైరీపై దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎక్కడైతే అన్యాయం జరిగిందో బాధితుల పక్షాన పోలీసులు నిలబడలేదో అలాంటి వారందరికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అభయం డిజిటల్ డైరీ అని పేర్కొన్నారు.పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. డిజిటల్ డైరీ మాకు శ్రీరామరక్ష మీ అందరి పట్ల పాశు పతాస్త్రంగా పని చేస్తుందన్నారు.చంద్రబాబు ఇళ్ల నిర్మాణాలపై విచారణకు విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు చూస్తే ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. అవిపూర్తయితే వైఎస్సార్‌సిపికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతోనే వాటిని ఆపేందుకు వందసాకులు వెతుక్కున్నారు. చివరకు పేదల నుంచి ఇంటికి 10%-%20 వేలు రూపాయలు వసూళు చేసే కార్యక్రమానికి మీ ఎంఎల్‌ఏలను దేవర దున్నపోతుల్లా వదిలారు. పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఒక్క ఇంటికైనా ఇచ్చారా? మార్చి 31లోపు పూర్తి చేసేందుకు



ఆర్నెళ్ల సమయ ఉంది. మీ ఎంఎల్‌ఎలకు చేతనైతే లక్షా 80 వేలకు ఇళ్లు నిర్మించమని చెప్పండన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ఇళ్ల నిర్మాణాలు జరగకుండా ఆపింది పరిటాల సునీత. ఇప్పటికీ నిర్మాణ సంస్థలు, మేస్త్రీలు సిద్ధంగా ఉన్నారు. అయినా ఒప్పుకోవడం లేదు. ఒక్కో ఇంటిపై ఆ ఎమ్మెల్యే (అనంతపురం)కు పది వేలు, ఈ ఎమ్మెల్యే (రాప్తాడు)కు పది వేలు ఇవ్వాలంట. మీ నాయన గంటా. మీ జేజినాయన ముడులు ఏమైనా ఇచ్చారా? ఇదే పద్ధతి రాష్ట్రమంతా ఉంది. మీ అందరి పేర్లూ డిజిటల్ డైరీలో రాసుకుంటాం. మీ అందరిపై ఖచ్చితంగా చర్యలుంటాయన్నారు.చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా మట్టి, ఇసుక, చివరకు ఇళ్ల నిర్మాణాల నుంచి కూడా మీకు డబ్బులు కావాలా? ఇంత దోచుకుంటున్న నీకు మెడికల్ కళాశాలల నిర్మాణాలకు 5 వేల కోట్లు ఖర్చు చేసేందుకు మనసులు రాలేదా? జగనన్న పెద్ద మనసుతో పేదలకు ఉచిత వైద్యంతో పాటు పేద పిల్లలకు వైద్యవిద్య అందించాలనే ఉద్దేశంతో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారు. అలాంటి వాటిని ప్రైవేట్‌పరం చేస్తారా..

దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకున్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలూ అమలు చేశాయన్నారు.

?బాలకృష్ణ బాధ్యత లేని మాటలు, స్త్రీలంటే గౌరవం లేని మాటలే మాట్లాడతాడు. అలాంటి వ్యక్తికి ఓట్లు వేస్తున్న హిందూపురం ప్రజలకు చేతులెత్తి మొక్కుతున్నా. అసెంబ్లీలో ఆయన మాట్లాడిన మాటలకు తెలుగుదేశం పార్టీకి మొహం ఎక్కడ పెట్టుకోవాలో దిక్కు తెలీడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వారి పార్టీకి పూర్తిగా మైనస్ అయింది. అయినా హిందూపురంలో టీడీపీకి బాలకృష్ణ తప్ప అభ్యర్థి దొరకలేదా?. 'అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి...కడుపు అయినా చెయ్యాలి' అని మాట్లాడిన వ్యక్తి బాలకృష్ణ. సభ్య సమాజంలో ఎవరైనా ఇలాంటి మాటలను ఒప్పుకుంటారా? నువ్వు కూడా ఇద్దరు ఆడపిల్లల తండ్రివే ఎలా మాట్లాడావు. గ్లాస్ ఇలా తిప్పి మ్యాన్సన్‌హౌస్ మందు తాగితే అమ్మ పెళ్లామవుతుందా...పెళ్లాం అమ్మవుతుందా? ఇది పూర్తిగా తప్పు'ఎవడు' అని చిరంజీవి గురించి మాట్లాడతావా ..

వైఎస్ జగన్‌పై చేస్తున్న దుష్ప్రచారమంతా చిరంజీవి రాసిన లేఖ, మహేష్‌బాబు, నారాయణమూర్తి మాటలతో పటాపంచలయ్యాయి. జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికత, పెద్దలను గౌరవించే విధానం ప్రజలకు అర్థమవుతోంది. చాలామందికి కమ్ముకున పచ్చపొరలు తొలిగిపోయి వాస్తవాలు తెలుస్తున్నాయి. పవన్‌కళ్యాణ్...నీ తల్లిని అవమానించిన వారి పంచన చేరి ఈరోజు డెప్యూటీ సీఎం పదవి తెచ్చుకున్నావు. మీ అన్నను అవమానిస్తే నోరు ఎత్తకుండా ఉన్నావు. వెన్నముక లేని పవన్‌కళ్యాణ్, నాగబాబు కేవలం పదవులే ప్రామాణికంగా చేస్తున్న రాజకీయాలను సభ్యసమాజం గుర్తిస్తోందన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషన్ పారదర్శకంగా ఉండాలి

### ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి -జె వి వి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి

**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరు ప్రజాస్వామ్యానికి భిన్నంగా వ్యవహరించడం వలన ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతున్నదని, ఎన్నికల కమిషన్ పారిదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి గాని రాజకీయాలతో భాగస్వామ్యం కాకూడదని జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్ నందు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ అధ్యక్షత వహించగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం రామకృష్ణారెడ్డి ఐక్యవేదిక భాగస్వామ్య సంస్థలు జె వి వి నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ నాయక్, ఇస్మాయిల్, జై భారత్ సంస్థ నాయకులు కుల్లాయప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థ అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. మచ్చుకైనా పారదర్శకత జవాబుదారితనం కనిపించకుండా రాజకీయ చట్టంలో బంధించబడింది అధికార నియంతృత్వానికి వదిలి ఉండడం వలన ప్రజాస్వామ్యం మొనగాడకు తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా నేపాల్




చిత్రంలో ప్రసంగిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం రామకృష్ణారెడ్డి

,బంగ్లాదేశ్, శ్రీలంక లాంటి పరిణామాలను భవిష్యత్తులో చవిచూసే ప్రమాదం ఉన్నదని అధిక భాగం నేర చరిత్ర కలిగిన నాయకులు ప్రజాప్రతినిధులుగా ఉండటం వలన చట్టాలను అనుకూలంగా మార్చుకొని వేలకోట్ల రూపాయలు ఎగవేతదారులకు అండగా నిలుస్తున్నారనేది నగ్న సత్యమన్నారు. అయితే స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ , ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రజలు, మేధావులు ,ప్రజాసంఘాలు ఐక్యం కలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు ఎం, సాంబశివుడు, సుబ్బ రాయుడు , టివి రెడ్డి ,ఎస్సీ ఎస్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు సాకే హరి , ఓ పి డి ఆర్ నాయకులు జి.సి.ప్రకాష్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు వెంకటేష్ , రాందాసు, లక్ష్మి ,ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ శంకర్ గౌడ్,భీమన్న, బయపరెడ్డి, తరిమెల రాజు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాహుల్,టి.యన్.రసూల్, కవులు షేక్ రియాజుద్దీన్ డాక్టర్ అంకె. రామలింగయ్య ,ఫణిభూషణ్, రోగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, వంతెనలు, పారిశుద్ధ్యంపై సమీక్షా సమావేశం

### ధర్మవరం అభివృద్ధి నా కర్తవ్యమే - మంత్రి సత్యకుమార్

### ప్రతి గ్రామం %-% ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుండాలి -సమీక్షా సమావేశంలో మంత్రి సత్యకుమార్

**శ్రీ సత్య సాయి ధర్మవరం, సెప్టెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండవ రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా రోడ్లు, వంతెనలు, కాల్వలు, భవనాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని సూచించారు.



ఇప్పటికే జరుగుతున్న రహదారుల పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు.

అలాగే, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, ప్రజారోగ్యం వంటి అంశాలపై సవివరంగా విచారించారు. పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన నా ప్రథమ కర్తవ్యం. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో సమస్యలు పరిష్కారమయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తాము అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులలో ,, కోలాట సందడి




**అనంతపురం (సాంస్కృతికం), సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** పల్లెలు పట్టణాలు చిన్న పెద్ద అనే భేదం లేకుండా పండుగ వేళలో సరదాగా ఆడే ఆటే కోలాటం.
ఈ నృత్య కోలాటం నేడు ఆధునిక పద్ధతుల్లో అబ్బురపరుస్తుంది. నవరాత్రుల్లో అందర్నీ ఆకట్టుకునే విధంగా చిన్నపిల్లలు మహిళలు ఒకే దుస్తుల్లో గుండ్రంగా తిరుగుతూ కోలాటం ఆడుతుంటే ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. సందర్భానుచితంగా బాణీలు కట్టిపాడే సాంప్రదాయ ఈ కళ .. కోలాటం.



### రంగుల దుస్తుల్లో మరింత శోభ:

శరన్నవరాత్రుల్లో చిన్నపిల్లలు మహిళలు ఒకే రకమైన దుస్తులను అలంకరించి కోలాటం ఆడుతారు. రెండు కర్రలను చేతులతో పట్టి ఒకదానికి ఒకటి కలుపుతూ గుండ్రని వరుసలో లయబద్ధంగా బాణీలను పలుకుతూ
ఆడే సాంప్రదాయమైన కోలాటకు వన్నెతెచ్చారు.
ఆయా గ్రూపులు చిన్నపిల్లలు మహిళలు ప్రత్యేకత చాటుకునేందుకు వివిధ రకాల సాంప్రదాయ దుస్తులను ధరించారు. కోలాట తాండవంతో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పిల్లలు మహిళలు కలిసి రెండు కర్రలను కలుపుతూ చేసే ధ్వనులు వీక్షకులకు ఈనెల విందు కలిగించాయి. కోలాట నృత్య కళారూపం నయనానందం.

### ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

నగరంలో శివన్నవరాత్రులను ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే మంగళవారం సాయంత్రం రాయల్ నగర్ లోని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారు కొంగుబంగారమై కొలువై ఉన్నారు. వెండి ప్రతిమలో ఉన్న అమ్మవారికి భారీ పూలమాలలు వేసి పట్టుచీరలో అలంకరించారు. కంచు ప్రతిమ పై కొలువై ఉన్న అమ్మవారికి పసుపు కుంకుమార్చన చేసి నైవేద్యం సమర్పించారు.

### దేవరకొండ కౌసల్య బృందం .. నృత్య కోలాటం

శరన్నవరాత్రులలో భాగంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ దేవరకొండ కౌసల్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ కౌసల్య బృందంచే




నిర్వహించిన కోలాటాన్ని చిన్నపిల్లలు, మహిళలతో కన్నుల పండుగగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో తేజోవతి, శిరీష, రమా, రాగిణి, లక్ష్మి, పద్మ, హేమ లత, శాంతి, సమృద్ధి, కుందనిక, దీపిక, సాధన, కృషిక, యశేశ్వని, రిదణ్య,వి, దక్షత, హర్షవర్ధన్, మహిమ, రేణుక పాల్గొన్నారు





# వాల్మీకి సర్కిల్ సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని

## మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం




**అనంతపురం కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నేడు స్వంత నిధులు రూ.50 లక్షల రూపాయలతో వాల్మీకి సర్కిల్ సుందరీకరణ పనులు చేస్తున్నామని అందులో భాగంగానే నేడు జరుగుతున్న పనులను స్థానిక వాల్మీకి సోదరులతో కలసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు పరిశీలించారు.కాంట్రాక్టర్ అనుంపల్లి వెంకటేషులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అక్కడ చేపట్టిన పనులను తెలియజేశారు. ఎమ్మెల్యే వెంకటేశుకు పలు సలహాలు సూచనలు చేశారు.. అనంతరం వాల్మీకి సర్కిల్లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను, అక్కడి నుంచి కొల్లాపురమ్మ ఆలయం వరకు డివైడర్ పనులను, డ్రైనేజి పనులను పరిశీలించారు. ఇప్పటికే ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాని ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసామని తెలియజేశారు. ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా ఆర్డీటీ సంస్థ తిరిగి యాదవిధిగా కొనసాగేలా చూస్తామని హామీ ఇచ్చారని, అవసరమైతే మరొక్క సారి కేంద్ర హోమ్ మంత్రిని కలుస్తామని తెలిపారు. విజయవాడలో ఇప్పటికే అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహం, పుట్టపర్తి సత్యసాయి బాబా విగ్రహాలను తయారు చేస్తున్న నిపుణుడి చేత తయారు చేయిస్తున్నామని తెలియజేశారు.

# మెడికల్ కళాశాల ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చిత్తూరు జిల్లా కేంద్రంలో నిరసన

## - అంబేద్కర్ విగ్రహనికి వినతి




**చౌడేపల్లి సెప్టెంబర్ 30, రిపబ్లిక్ న్యూస్.** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు పిలుపు మేరకు మంగళవారం చిత్తూరు జిల్లా కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లను ప్రైవేటీ కరణ చేయవద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి పి పద్ధతిలో ప్రభుత్వం మెడికల్ కళాశాలలు అప్పగిస్తే ఎస్సీలు వైద్య విద్య ను అభ్యసించడానికి దూరం కావాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గం ఎస్సీ విభాగం అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప ఆధ్వర్యంలో పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, రొంపచర్ల ఎస్సీ విభాగం అధ్యక్షులు, ఎంపీపీ లు,జడ్పిటిసిలు, సర్పంచులు, పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల లోను వైఎస్ఆర్సిపి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణకు అంగీకరించబోమని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్దేశ పూర్వ కంగానే, పేదలకు వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేయడానికి పిపిపి విధానాన్ని ఎంచుకున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో పుంగ నూరు నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు బ్యాంక్ రెడ్డప్ప, సోమల ఎంపీపీ పల్లం ఈశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు కల్లూరు చెంగయ్య, రాజశేఖర్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి కందూరు రమణయ్య, ప్రతాప్, రాజశేఖర్, మనికంట, ఎం సీతాపతి లు పాల్గొన్నారు.

# శోభాయానం ... నేత్రపర్వం




**అనంతపురం (సాంస్కృతి కం), సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారిని శ్రీ మహా దుర్గ గా అలంకరించి కొలువుదీర్చారు. అధిక సంఖ్యలో భక్తులు దుర్గాదేవిని దర్శించుకుని పరవశించారు.
కొలువుతీరిన అమ్మవారు భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్నారు. మహా దుర్గా రూపంలో వెండి కిరీటంతో దర్శనమిచ్చారు. వెండి కిరీటం అలంకరించి, భారీ పూల మాలలు వేసి, విద్యుత్ దీపాలతో మండపాన్ని అలంకరించారు. భక్తులకు తానున్నానని అభయం ఇవ్వనున్నట్లు అమ్మవారు కొలువై ఉన్నారు. అనంతపురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు శ్రీ మహా దుర్గ రూపంలో దర్శనమిస్తున్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో, పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 9వ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు.
అనంతరం జిల్లా ప్రజలు అమ్మవారి కృపతో ఈ సంవత్సరం సకాలంలో పంటలు పండి రైతాంగం ,వ్యాపారులు ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 9వ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో మంగళవారం ముఖ్యఅతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడం అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలిపారు. రాష్ట్రంలోని ఏ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడిన వారు అవుతున్నారని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నగరంలో జాతీయ బ్యాంకులు, కార్పొరేట్ బ్యాంకులు ఎన్ని ఉన్నా అర్బన్ బ్యాంకుకు సాటి రావని , నీతి నిజాయితీ నిబద్ధత ఉన్న. చదువుకున్న వ్యక్తిని చైర్మన్ గా ఎన్నుకోవడం, విద్యావంతులైన అనుభవజ్ఞులైన,పాలకవర్గం వస్తే ఎలా ఉంటుందో అభివృద్ధి అనేది చేసి చూపించారని కితాబునిచ్చారు. వీరందరూ ప్రజలకు వీలైనంత ఇంకా ఎక్కువ సేవ చేయాలనీ తెలియజేశారు. 22వేల మంది పేద ,మధ్య తరగతి కుటుంబాలకు లోనింగ్ చేయడం ఆషామాషీ కాదన్నారు. చెప్పులు కుట్టేవారినుంచి, తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసే వారికీ,కూరగాయల, పండ్ల వ్యాపారులకు, చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ రుణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారులనుంచి రక్షిస్తున్నారని అభినందిచారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సి ఇ ఓ విజయభాస్కర్ ,బ్రాంచ్ మేనేజర్లు ,మరియు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్ ,గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,వద్దే వేంకటాద్రి ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకారంలో బోయకొండ గంగమ్మ తల్లి




**చౌడేపల్లి సెప్టెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో తీర్చిదిద్దారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. అమ్మవారిని పుంగనూరు న్యాయమూర్తి చంద్రశేఖర్ రెడ్డి ,పలమనేరు ఆర్డిఓ భవానీలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం స్వాగతం పలికి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, సుగుణ ,చౌడేపల్లి రాందేవ్ జువెలరీస్ దేవి, మదనపల్లి మణికంఠ, సుమీల, రామసముద్రం వినోద్ కుమార్, కుటుంబ సభ్యులు పుంగనూరు బాలాజీ ,లక్ష్మి, అనంతపురం గోపీనాథ్ యాదవ్,మోక్ష వతి లు ఉభయ దారులుగా వ్యవహరించారు .వారందరిని యాగశాలలో పలు హోమాల ముందు కూర్చోబెట్టి హోమాధి కార్యక్రమాలు అయిన తర్వాత అమ్మవారి ప్రతిమతో పాటు పవిత్ర తీర్థప్రసాదాలు అందించి గౌరవించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# శక్తి స్వరూపిణి దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం బాగుండాలి

## ప్రజలంతా సంతోషంగా పండుగ చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి.

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** శక్తి స్వరూపిణి దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం నగరంలో పలు ఆలయాలు, మండపాలకు వెళ్లిన అమ్మవారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ నగర్ లో స్త్రీ శక్తి మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్నారు. బోయవీధిలోని శ్రీనివాస హాస్పిటల్ వద్ద శ్రీ కృష్ణ భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జేఎల్ మురళీతో పాటు బ్యాంక్



సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అక్కడ ప్రతి రోజు ఆధ్యాత్మికత చాటేలా కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అద్భుతంగా నృత్యాలు చేసిన చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పాతవూరు, కొత్తూరు అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఇంత పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9రోజుల పాటు జరిగే ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఇంత పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆలయాల నిర్వాహకులు అన్ని చోట్ల ఆధ్యాత్మికతను చాటేలా ఏర్పాట్లు చేశారన్నారు. నవరాత్రుల సమయంలో అమ్మవారు తొమ్మిది రూపాలలో దర్శనమిస్తారని విశ్వసిస్తారన్నారు. అమ్మవారు శక్తికి ప్రతీక, కాబట్టి నవరాత్రులు భక్తి, శక్తి, సంస్కృతుల సమ్మేళనంగా జరుపుకుంటారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఏ పని చేపట్టినా ప్రజలకు విజయం చేకూరాలని ఆయన కోరుకున్నారు. అలాగే బుధవారం ఆయుధపూజను, గురువారం విజయదశమిని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

# లక్షలాది భక్తులకు అలుపెరగని సేవలు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించి దేవస్థానం, జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు కలిసి విస్తృత ఏర్పాట్లు చేశాయి. భక్తులకు అందిస్తున్న ప్రధాన సేవలు:చిన్నారుల కోసంవేడి పాలు %ఢ% బిస్కెట్లు పంపిణీ6,600 లీటర్ల పాలు ? 70,000 కప్పుల ద్వారా అందజేతఆహార, పానీయాలు1,75,000 బిస్కెట్ ప్యాకెట్లు3,60,000 మజ్జిగ ప్యాకెట్లు35 లక్షల మంచినీటి సీసాలువృద్ధులు, దివ్యాంగుల కోసంబ్యాటరీ కార్లుచక్రాల కుర్చీలుప్రత్యేక శ్రద్ధతో సహాయ సేవలుసేవా సంస్థల పాత్రరెడ్ క్రాస్ సంస్థ: జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, రోజుకు మూడు షిఫ్టుల్లో సేవలుపోలీసు "సేవాదళ్" బృందం: భక్తుల రక్షణ, సహాయ సహకార కార్యక్రమాలుహెల్పింగ్ హ్యాండ్స్: పాల పంపిణీలో చురుకైన భాగస్వామ్యంలిటిల్ హ్యాండ్స్ "శక్తి సేవ" వాలంటీర్లు: ఆలయంలో విభిన్న విభాగాల్లో సేవలుపారిశుద్ధ్యం1490 మంది పారిశుద్ధ్య కార్మికులు %–% నగరపాలక సంస్థ తరఫున విస్తృత సేవలుమరుగుదొడ్ల పరిశుభ్రతకు ప్రత్యేక శ్రద్ధ %–% భక్తుల ప్రశంసలు అందుకుంటున్న నిర్వాహకులుభక్తుల స్పందనరేయింబవళ్లు అలుపెరగకుండా పనిచేస్తున్న సేవకులపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని పలువురు భక్తులు పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించండి: బొండా ఉమ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
41వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, శ్రీ రామరాజు భూషణ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో, ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అర్హులైన 50 మంది నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ?4,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, మొత్తం ?2 లక్షల ఆర్థిక సాయం పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఇది పెద్ద దోహదం చేస్తుందని బొండా ఉమ తెలిపారు. అలాగే, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేకంగా గోల్డ్ మెడల్స్, పారితోషికాలు మరియు మెమెంటోలు బహూకరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి మరింత ప్రోత్సాహం కలిగించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు.

**నూతన వెబ్‌సైట్ ప్రారంభం**
ఈ సందర్భంగా ట్రస్ట్ యొక్క నూతన వెబ్‌సైట్‌ను %మీఝా% బొండా ఉమ ప్రారంభించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ట్రస్ట్ యొక్క కార్యకలాపాలు, లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు వంటి సమాచారాన్ని ప్రజలకు అందు బాటులోకి తేవడమే కాకుండా, ట్రస్ట్ పారదర్శకతను పెంచడం మరియు మరింత మంది దాతలను ఆకర్షించడం లక్ష్యంగా ఉంది.

**పాల్గొన్న విశిష్ట వ్యక్తులు**
ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు %ఖ%.కోటంరాజు, కార్యదర్శి పూసపాటి సాయి కృష్ణ, కోశాధికారి %జష్ట%. కోటంరాజు, కార్యవర్గ సభ్యులు కూరపాటి గీతాంజలి దేవి, అనసూయ దేవి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ విజేతల సన్మాన కార్యక్రమం

## - నందిగామ నియోజకవర్గంలో చారిత్రక ఘట్టం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 30: (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్లో నందిగామ నియోజకవర్గానికి చెందిన 69 మంది విజేతల ఎంపిక గర్వకారణంగా నిలిచింది. వారిలో 55 మంది ఉపాధ్యా యులను ఘనంగా సన్మానిం చేందుకు నందిగామ పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రావు భవనంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. నియోజక వర్గ స్థాయిలో ఈ తరహా సన్మాన వేడుక తొలిసారిగా నిర్వహించబడటం విశేషం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై, ఉపాధ్యాయు లను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, డీఎస్సీ విజేతలు తమ కృషితో ఉపాధ్యాయఉద్యోగాలు సాధించి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటా లకు పాలాభిషేకం నిర్వహించ డం ద్వారా వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్, కేవలం 15 నెలల పాలనలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల కోసం మెగా డీఎస్సీ నిర్వహించి రాష్ట్రానికి శిక్షణా భవిష్యత్తు అందించినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు పొందుతున్నారు. ఆయన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాల యంలో విద్యనభ్యసించి, ఆవిష్కృత దృష్టితో విద్యారంగా న్ని అభివృద్ధి చేస్తున్నారు.డీఎస్సీ ప్రక్రియకు తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గత పాలనలో 12 సార్లు డీఎస్సీ నిర్వహించి దాదాపు రెండు లక్షల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలు విద్యారంగంలో చిరస్మరణీయంగా నిలవాలని పలువురు నేతలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం పార్టీలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలు వలను ప్రతిబింబిస్తూ, నందిగామ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపింది. మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), వివిధ మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, విద్యాశాఖ అధికారులు, కూటమి నేతలు, మరియు స్థానిక ప్రజానీకం పెద్దఎత్తున ఈ వేడుకలో పాల్గొన్నారు.

# నందిగామ నగర పంచాయతీకి ద్వితీయ శ్రేణి పురపాలక హోదా

## - వార్డు పునర్విభజన ముసాయిదా విడుదల



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నగర పంచాయతీకి ద్వితీయ శ్రేణి పురపాలక సంఘ హోదా లభించిన నేపథ్యంలో, పురపాలక శాఖ కమిషనర్ %ఢ% సంచాలకుల ఆదేశాల మేరకు, ఇప్పటి వరకు ఉన్న 20 వార్డు లను 28 వార్డులుగా పునర్వి భజన చేయడం జరిగింది. ఈ పునర్విభజనపై రూపొందిం చిన ముసాయిదా ప్రతులను 2025 సెప్టెంబర్ 30 (మంగళవారం) నుండి క్రింది ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజాదర్శనార్థం ప్రదర్శించారు:రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంతహసీల్దార్ కార్యాలయంమండల పరిషత్ కార్యాలయంసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంఉపఖజానాధికారి కార్యాలయంతపాలా కార్యాలయంపురపాలక సంఘ కార్యాలయంప్రజలు, పౌర సమాఖ్యలు, స్వచ్ఛంద సంస్థలు లేదా ఇతర స్టేక్‌హోల్డర్స్ ఎవరికైనా ఈ ముసాయిదాపై అభ్యంతరాలు లేదా సూచనలు ఉన్నచో, అవి 06.10.2025 సాయంత్రం 5 గంటలలోపు నందిగామ పురపాలక సంఘ కార్యాలయా నికి లిఖితపూర్వకంగా అంద జేయాలని కమిషనర్ జి. లోవరాజు విజ్ఞప్తి చేశారు.

# దసరా శుభ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, దసరా శరన్నవరాత్రులను పురస్క రించుకుని, సెంట్రల్ నియోజక వర్గ మహిళలకు దసరా కానుక గా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే వారి కార్యాలయంలో, తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించబడింది. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ: "దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న ఈ తరుణంలో, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో కూడా పండుగ వాతా వరణం నెలకొంది. భక్తులు భక్తి శ్రద్ధలతో దుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఇంద్రకీలాద్రిపై లక్షన్నర నుంచి రెండు లక్షల మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తున్నారు."అలాగే ఆయన తెలిపారు: "భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు మరియు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేశాయి. క్యూలైన్లు, భద్రత, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాము. భక్తులందరికీ అమ్మవారి దర్శనం సులభంగా అందేలా చర్యలు తీసుకున్నాం."ఈ కార్యక్రమంలో మహిళల ఆత్మీయతను ప్రదర్శిస్తూ %–% "మా చెల్లెల్లు ఎప్పుడూ మా కుటుంబ సభ్యులే. వాళ్లకు తోడుగా నిలవడం, వారిని కాపాడుకోవడం మన బాధ్యత," అని పేర్కొన్నారు."పండగ అనేది కొద్దిమందితో జరుపుకునేది కాదు, కుటుంబ సమేతంగా అందరూ కలసి జరుపుకునేది. తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది," అని బొండా ఉమా తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ మరియు ప్రధాన కార్యదర్శి పైడి తులసి విజయవంతంగా నిర్వహించారు. వందలాది మహిళా కార్యకర్తలు పాల్గొనడం ద్వారా ఈ వేడుక మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు, విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు.

# దసరా సందర్భంగా దాములూరులో యూత్ కబడ్డీ టోర్నమెంట్ ఆరంభం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
దసరా ఉత్సవాల ఉత్సాహంలో భాగంగా దాములూరు గ్రామ యువత ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభ మైంది. చుట్టుపక్కల గ్రామాల నుండి మొత్తం ఎనిమిది జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి.మొదటి రోజున నాలుగు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించగా, మధ్యలో వచ్చిన వర్షం ఆటలకు అంతరాయం కలిగించింది. అయితే, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, ఎంపైర్లు గోపి మరియు వినోద్, మందాస్ శ్యామ్, నంద పురుషోత్తం, ఇనపనూరి రామస్వామి, కందుకూరి అనిల్ కృష్ణ తదితరుల సమన్వయంతో ఆటలనుపునఃసర్వదించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ టోర్నీలో ప్రథమ బహుమతి రూ.5,000, ద్వితీయ బహుమతి రూ.4,000, తృతీయ బహుమతి రూ.2,000గా నిర్ణయించగా, అదనంగా కన్సొలేషన్ ప్రైజులు కూడా అందుబాటులో ఉంటాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలు గ్రామస్తుల ఆసక్తిని పెంచుతూ, స్థానిక క్రీడా సాంస్కృతిక వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# పిఎమ్ఏవై జిప్లస్ 3 ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో ఆ అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆ అధికారులకే తెలియాలి. అక్కడ పట్టించుకునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వాళ్ళు వచ్చి పట్టించుకుమున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. తర్వాత ఇల్లులు కట్టలా ఆతర్వాత బ్యాంక్ వారు ఇళ్ళు మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్,మెస్సేజ్, ఇమెయిల్స్ ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు. తర్వాత ప్రభుత్వం మారింది తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము మీకు జి౦3 ఇళ్ళు ఇస్తాము మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవ్వన్నీ దృష్టిలో ఉంచుకుని అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద నమ్మకంతో బలంగా కోరుతున్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## - భక్తులకు అన్నప్రసాద వితరణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 30:(రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో మంగళవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ శాసనసభ సభ్యురాలు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయా నికి విచ్చేసిన ఆమె, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం స్వయంగా అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తూ సేవా పరమార్థాన్ని చాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దసరా శరన్నవ రాత్రులు మన సాంప్రదాయాలు, సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తూ, మహిళా శక్తిని ప్రతిబింబించే పర్వదినాలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ను స్థానికులు ఆత్మీయంగా పలకరించి, వారి పట్ల కృతజ్ఞతాభివ్యక్తి చేశారు.

# జగ్గయ్యపేటలో దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహణ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని అయ్యప్పనగర్‌లో ఉన్న శ్రీ గాయత్రి దేవి ఆలయంలో దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు దుర్గారూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఇలాంటి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగి స్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మాడపాటి కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# జేటిపిటి దుర్గ మహాలక్ష్మికి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి

## -తంగిరాల సౌమ్య అభినందనలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గానికి చెందిన ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామానికి చెందిన జెట్‌పిటి దుర్గ మహాలక్ష్మి ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆమె మంగళవారం నాడు ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆమె శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య దుర్గ మహాలక్ష్మిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. వడ్డెర సమాజ అభ్యున్నతికి కార్పొరేషన్ మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. ప్రజల అవసరా లను గుర్తించి, ప్రభుత్వ పథకాల వలన పేద మరియు వెనుకబడిన వర్గాలకు మేలు చేకూర్చే విధంగా కార్యాచరణ కొనసాగించాలని తంగిరాల సౌమ్య సూచించారు. ఈ అభియానం వడ్డెర సమాజ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని ఆశించవచ్చు.

# బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి




**మెదక్ జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 30 :** నిర్మల్ జిల్లా గోదావరి నది తీరాన ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, చదువుల తల్లిగా కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని మంగళవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి మాజీ జడ్పీటీసీ పల్లె జయ శ్రీ ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, చంద్రం కృష్ణ గౌడ్, శివ్వపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, కూర్మ లక్ష్మణ్, కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రావు, జంగం వెంకటేష్, శివరామ్ గౌడ్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న దసరా నవరాత్రి వేడుకలు..

## చిలుక వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తేదీ 22 09 నుండి తేదీ 02 10 అక్టోబర్ వరకు నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఉత్సవమూర్తులకు లక్ష్మీ కటాక్షం కొరకై నాణాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హెూమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఇట్టి హెూమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. చిలుక వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేయగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు, చౌటుకురి అంజయ్య, చిలుక గంగాధర్, భూమయ్య, మహేష్, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, భక్తులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర దేవాలయంలో కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు..

## సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 09,వ రోజు గరుడ సేవలో కైంకర్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా సింహ వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి, బతుకమ్మ కు ప్రత్యేక స్థానం

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 30** మెదక్ పట్టణం లోని రామాలయం గుడిలో కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు. తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చేయూత పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# దుర్గా భవాని మాత దర్శనం చేసుకున్న బి ఆర్ఎస్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**ఆందోల్ సెప్టెంబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)**

శరన్నవరాత్రులను పురస్కరించుకొని జై దుర్గా భవాని మాత ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట పట్టణంలో దుర్గామాత దర్శనం చేసుకున్న బి ఆర్ఎస్ ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్

ఆయన మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గం ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో అమ్మవారి కృపతో చిన్న పెద్ద కుల మతాలకు అతీతంగా అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అందరూ కలిసిమెలిసి ఉండేలాగా అందరిపై ఉంచాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు అదేవిధంగా బి ఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి లింగాగౌడ్ డిబి నాగభూషణం డాకుర్ శంకరయ్య మొగులయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

## స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యం

## కాంగ్రెస్ మోసాల బాకీ కార్డును ఇంటింటికి ప్రచారం చేయాలి -తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి






**తాండూరు సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో రోహిత్ రెడ్డి నియోజకవర్గం లోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించబోతుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి విఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని. ప్రజలు కాంగ్రెస్ ను నమ్మడం లేదని అన్నారు. ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి మరోసారి పార్టీ సత్తాను చాటి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ఆరోగ్యారంటీలు 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ఇట్టి విషయాన్ని ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియపరచాలని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బాకీ పడ్డ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఇంటింటికీ అందించి ప్రచారం చేయాలని అన్నారు. ఈ ఎన్నికలలో ముఖ్య మండల నాయకులు ప్రధాన పాత్ర వహించాలని యువతకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని కావున మనమందరం కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో



పెద్దేమూల్, యాలాల , బషీరాబాద్, తాండూరు మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న పౌండేషన్ చేయూత

## అమ్మానాన్న లేని పిల్లలుకు దసరా కానుక -హర్షం వ్యక్తం చేసిన టీవీవీ కార్యదర్శి కే. రవీందర్ గౌడ్



**వికారాబాద్ జిల్లా,**
**సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
తల్లిదండ్రులు లేని పిల్లలకు అమ్మానాన్న ఫౌండేషన్ సహకారం అభినందనీయం అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె. రవీందర్ గౌడ్ అన్నారు. కొడంగల్ లోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో అమ్మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు దసరా పండగ సందర్భంగా కొత్త వస్త్రాలు మరియు పండుగకు పిండివంటలు చేసుకొనుటకు వంట సామాగ్రిని అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవీందర్ యాదవ్ మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా కిరాణం మరియు కొత్త వస్త్రాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు జామెట్రీ బాక్సులు అందించడం జరిగింది .
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..తెలంగాణలో అతిపెద్ద పండుగ అయినటువంటి బతుకమ్మ మరియు దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కొత్త వస్త్రాలు ధరించి పిండివంటలతో ఆనందోత్సవాలతో జరుపుకుంటారు కాబట్టి ఈ యొక్క అనాధ పిల్లలు తాము కూడా అందరిలాగే ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని వారికి అండగా అమ్మా నాన్న ఫౌండేషన్ మరియు విద్యావంతుల వేదిక ఉంటుందని తెలియజేస్తూ వారు భవిష్యత్తులో ఉన్నత విద్యను పొందడానికి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, లక్ష్మీనారాయణ గుప్తా, మిఠాయి రాజు, నవీన ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ రాజ్, శంకర్ నాయక్ మరియు అమ్మా నాన్న ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో తొమ్మిదవరోజు దసరా మహెూత్సవాలు సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి






**శ్రీశైలం సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీశైలంలో దసరా మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి తొమ్మిదవరోజులో భాగంగా నేడు సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సిద్ధిదాయిని అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు,వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి సిద్ధిదాయిని అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు కైలాసవహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్సవానికి బయలుదేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహరించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్రమంలో అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.......

# “మూలపుటమ్మ దర్శనంతో ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రం పరవశం!”




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**

శరన్నవరాత్రి దసరా మహెూత్స వాలలో తొమ్మిదవ రోజు విశేషంఇంద్రకీలాద్రి, విజయవాడ సెప్టెంబర్ 30, మంగళవారంశరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన జగదంబ మాత శ్రీవరలక్ష్మీదేవి, నవరాత్రుల తొమ్మిదవ రోజు మూలపుటమ్మ అవతారంలో భక్తులకు దివ్య దర్శనాన్ని కలిగించారు. భక్తజనం కోలాహలంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉల్లాసంతో నిండి ఉంది. ఈ సందర్భంగా భక్తుల రాకతో దేవస్థాన పరిసరాలు విశేషంగా అలంకరించబడ్డాయి. పుష్పాల తో, విద్యుద్దీపాల అలంకరణ లతో ఇంద్రకీలాద్రి పర్వతం తేజస్సుతో తళుక్కుమంది. అత్యుత్తమ ఏర్పాట్లు %-% సమన్వయంగా అధికారులు పని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్, దేవాదాయ శాఖ, పోలీసులు, నగరపాలక సంస్థ, మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో భద్రత, శాంతిభద్రతలు, పారిశుధ్యం, డ్రింకింగ్ వాటర్, క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు సమర్థవంతం గా నిర్వహించారు. భక్తుల అనుభూతులు దర్శనానంతరం భక్తులు అమ్మవారి అనుగ్రహాన్ని పొందిన సంతృప్తితో కనిపించారు. “మూలపుటమ్మ గా అమ్మవారు ప్రత్యక్షమై మన దుఃఖాలను తొలగిస్తున్నారు” అని భక్తులు అన్నారు. ఇంద్రకీలాద్రి ప్రస్తుతం భక్తిశ్రద్ధ లతో మెరుస్తోంది. నవరాత్రుల ఉత్సవాలు చరమశ్రేణికి చేరుకుంటున్న వేళ, ఇది ఒక అపూర్వ ఆధ్యాత్మికఅనుభూతి.

# రామసముద్రం మండల కేంద్రంలో
# సంబరాల కేకలు - ప్రజల హర్షధ్వానాలు








**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 30**
రామసముద్రం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కేశవరెడ్డి మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ గెవన్న గారి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి బెయిలు మీద విడుదలతో రామసముద్రం వీధుల్లో బాణాసంచా శబ్దాలు మారుమోగాయి,స్వీట్లు పంచి ఉత్సవాలు చేసుకున్నారు.ప్రజల హృదయాల్లో ఆనందం ఉప్పొంగి,ఉత్సాహం రెట్టింపు అయింది.మన రాజంపేట ప్రజల గుండెల్లో చెరగని ముద్ర స్థానం సంపాదించిన మన ప్రజానాయకుడు,మన గర్వకారణం,రాజంపేట ఎంపీ "పీవీ మిథున్ రెడ్డి గారు"%॰%ఈరోజు బెయిల్ లభించడంతో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది.ప్రజల మనసుల్లో నమ్మకాన్ని నాటిన నాయకుడు,ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండి నడిపించే నాయకుడు, అన్యాయానికి ఎదురు నిలిచే ధైర్యవంతుడు.తెలుగు రాష్ట్రాల్లో ఈ రోజు నిజంగా దసరా పండుగ రెండు రోజుల ముందుగానే ప్రారంభమైనట్లే.ప్రజల కోసం పోరాడే మిథున్ రెడ్డి తిరిగి మన మధ్యకు రావడం,ప్రతి ఒక్కరికి కొత్త ఉత్తేజం,కొత్త ఆశలు నింపింది.మిథున్ రెడ్డి గారు మా గర్వకారణం %-% మా బలం %-% మా భవిష్యత్తు.మన ప్రజానాయకుడు స్వేచ్ఛగా బయటకు వచ్చిన ఈ రోజు, చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమానికి ఎంపీపీ కుసుమ కుమారి ,వైస్ ఎంపీపీ,సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు,అభిమాన ులు,మండల పరిసర ప్రాంత ప్రజలు మరియు జిల్లా,మండల,పంచాయతీ స్థాయి నాయకులు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు -డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం





**తిరుమల, సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

# వర్ష బాధితులకు సిపిఎం నేతల పరామర్శ

## అధికార పార్టీ నేతలు ఎక్కడంటూ విమర్శలు

కర్నూల్లు, **సెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన బాధితులకు మేమున్నామంటూ ఆసరా కల్పించాల్సిన ఎంపి, ఎమ్మెల్యేలు ఎక్కడ అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నిలదీశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్ తో కలసి ఆదోని పట్టణంలోని డిఎస్పీ బంగ్లా ఏరియా లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడారు. గత శనివారం అర్ధ రాత్రి కురిసిన భారీ వర్షం కురవడంతో ఇళ్ల లో నీరుచేరి ఈ ప్రాంతంలో 15 కుటుంబాలు సర్వం కోల్పోయరన్నారు. వారిని ఆదుకోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుందన్నారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అతలాకుతులం అయ్యారని వర్షాలలో సర్వస్వం కోల్పోయి, వీధినపడి, సహాయం చేసే అధికారుల రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేసులు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సాయం అందించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించాలన్నారు. కూలి పనులు చేస్తే తప్ప పూట గడవని పేద కుటుంబాలు ఉన్న కొద్దిపాటి తిండి గింజలు కూడా భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయామని స్థానిక మహిళలు సిపిఎం నాయకత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ భారీ వర్షాలకు వీధిలైట్లు లేక రోడ్డు సౌకర్యం లేక కారు మబ్బుల్లో విష పురుగుల మధ్య జీవనం సాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని వారు తెలిపారు. అదే విధంగా గత వారం రోజుల నుండి త్రాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఆదోని సబ్ కలెక్టర్ , సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన పేద కుటుంబాలు అందరికీ ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని వారు కోరారు.

## సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు

**అమరావతిసెప్టెంబర్30 (రిపబ్లిక్ న్యూస్)** నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ అరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.

# ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం
## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఇంటింటికి చేరవేయాలి
## జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్



**అందోల్ సెప్టెంబర్ 30 ( ప్రజా రిపబ్లిక్ )**
స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందని తెలంగాణ రాష్టం జడ్పిటిసి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాజీఅన్నారు. మంగళవారం జోగిపేట పట్టణంలోని ఒక సమావేశంలో నియోజకవర్గం లోని తన అనుచరులతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్టం జడ్పిటిసి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ
రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించబోతుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి బి ఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని. ప్రజలు కాంగ్రెస్ ను నమ్మడం లేదని అన్నారు. ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి మరోసారి పార్టీ సత్తాను చాటి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ఇట్టి విషయాన్ని ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియపరచాలని యువతకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.

# బషీరాబాద్ జడ్పీ బరిలో అజయ్ ప్రసాద్!
## -ప్రజల్లో ఆదరణ కలిగిన నాయకులు
## -జడ్పీ బరిలో ముందు ఉన్న నేత






**బషీరాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజా రిపబ్లిక్ )**బషీరాబాద్ జడ్పిటీసీ బీసీ స్థానం కావడం తో స్థానిక నేత గా మండల కాంగ్రెస్ పార్టీ లో ప్రముఖులు ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి కీ సన్నిహితులు గా అందరి నోటా ఒక్కటే పేరు ప్రస్తుతం మారు మోగుతుంది పీఏసీఎస్ అజయ్ ప్రసాద్. బషీరాబాద్ మండల జడ్పి బరి లో పేరు వినిపిస్తుంది. గత 20 సంవత్సరాలు గా మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తున్న నేతగా పేరుగాంచిన నేత అజయ్ ప్రసాద్ కీ బషీరాబాద్ జడ్పి బరి లో నిల్చుంటే తిరుగులేని వ్యక్తిగా గెలుపు దిశ లో మెజార్టీ తో గెలుపు కాయం అని ప్రజలు, స్టానిక నాయకులు వాపోతున్నారు. మండలం లోని అన్ని గ్రామల ప్రజలతో నాయకులు తో ప్రతేక అనుబంధం ఎర్పర్చుకున్న నేత అజయ్ ప్రసాద్ కి తిరుగులేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యల పైన ప్రజలకు నిత్యం మండల కేంద్రంలో అందుబాటులో ఉంటూ ప్రజా నాయకులుగా పేరు ప్రాఖ్యతలు సాధించిన వ్యక్తి గా ఉంటూ గెలుపు దిశ లో ముందు వరుసలో ఉన్న వ్యక్తి గా ప్రజలు వాపోతున్నారు

# పంచాయతీ లో ఎస్సీ లకు దక్కని స్థానాలు
## బషీరాబాద్ మొత్తం 14వార్డుల్లో కేవలం ఎస్సీ కి ఒకే స్థానం



**బషీరాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు కేవలం ఒకే స్థానం కల్పించి అన్యాయం చేశారు. ప్రతి ఎన్నికల్లో బషీరాబాద్ పంచాయితీ కి ఎస్సి వార్డు ల స్థానాలు 3 వరకు ఉండేవి వార్డు సభ్యులు కావాలని అనుకున్న ఎస్సీ యుకులకు కేవలం ఒకే స్థానాన్ని కలిపించి వారి ఆశల పై నీరు చల్లారు. 14 వార్డులో కేవలం ఒకే స్థానం కేటాయించడం ఏంటి అని స్థానిక నాయకుల పైన అధికారులు పైన యువకులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయలకు ఎస్సీ ల ను దూరం చేసే కుట్ర గా కొందరు వాపోతున్నారు.

# దుర్గాదేవిగా అలరించిన వైష్ణవి మాత
## సామూహిక చండీ హెూమం తో దద్దరిల్లిన ఆలయం



**చౌడేపల్లి సెప్టెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దేవీ నవరాత్రుల్లో తొమ్మిదవ రోజున దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా చండీ హెూమం ప్రత్యంగిరా హెూమం లక్ష్మీ హెూమం వేద పండితులు విశ్వనాథ్ శాస్త్రి గారిచే ఎంతో ఘనంగా జరిగాయి పీలేరు,మదనపల్లి, పలమనేరు, పుంగనూరు,చౌడేపల్లి, ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారి హెూమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శన భాగ్యం కల్పించారు ఈరోజు ఉపయోదారులుగా పలమనేరు కు చెందిన ఉమాశంకర్ ధర్మపత్ని రజిత, మునిరత్నం రెడ్డి ధర్మపత్ని గీత, పుంగనూరు కు చెందిన వేణు ధర్మపత్ని శిల్ప, తెల్ల నీళ్లపల్లి కి చెందిన శంకర్ రెడ్డి ధర్మపత్ని శంకరమ్మ, బిల్లేరుకు చెందిన ఆనందాచారి ధర్మపత్ని రత్నమ్మ పుదీపట్లకు చెందిన ఆంజప్ప ధర్మపత్ని అంజమ్మ ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కొలింపల్లి గ్రామపంచాయతీ నాయకులచే ఎంపీ మిథున్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం



**చౌడేపల్లి సెప్టెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని దిగుపల్లి పంచాయతీ కొలింపల్లి క్రాస్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసిపి అగ్రనేతలపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందన్నారు. స్కామే లేని లిక్కర్ లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అన్యాయంగా కేసులో ఇరికించారన్నారు. ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని ,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారని తన కుమారుడు కడిగిన ముత్యముల జైల నుంచి వస్తాడని ఆయన ఆనాడే చెప్పారన్నారు.అనంతరం కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగిరెడ్డి, షంషీర్, మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, బోయకొండ మాజీ ఛైర్మన్ శంకర్ నారాయణ ,మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు అనుప్రియ, శెట్టిపేట శంకరప్ప, రాజన్న , వెంకటరెడ్డి, లడ్డు రమణ, జిఆర్ఎస్ రమణ, ప్రసాద్ నాయుడు, చరణ్ ,వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటంకం లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించాలి

## డి.యం.ఎచ్ ఓ.డాక్టర్ ఈ బి దేవి.

**అనంతపురం వైద్యం, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న రెగ్యులర్ డాక్టర్లు సర్వీస్ నిబంధనలలో మార్పులు కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 30 వ తేదీ నుండి బంద్ లో వెళ్ళినందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల యందు ప్రతి రోజు ప్రజలకు అందించేటువంటి వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బందులు , ఆటంకాలు కలగకుండాచర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తాత్కాలికంగా వైద్య పరిషత్ ఆసుపత్రులలో పనిచేస్తున్న 28 మంది వైద్యులను, అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలో పనిచేసే 26 మంది వైద్యులను ప్రభుత్వం నియమించిచిందని వీరిని వివిధ ప్రాథమిక వైద్య కేంద్రాలకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బందిని కలుపుకొని ఆసుపత్రి



యందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయ పాలన పాటించి వైద్య సేవలు అందించాలన్నారు. ఇతర సమయాలలో విధులుకు కేటాయించిన సిబ్బంది విధిగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అనంతరం జిల్లాలో ఉన్న 104 వాహనాలలో పనిచేస్తున్న సిబ్బంది అధికారుల ఆదేశాలు మేరకు ప్రాథమిక వైద్య కేంద్రం లో నే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. 108 వాహన వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు, సిబ్బంది సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని ఒక ప్రకటనలో తెలిపారు . ఎక్కడైనా వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం లేదా ఇబ్బందులు తలెత్తితే వెంటనే చర్యలు చేపట్టడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇబ్బందుల కలిపితే అలాంటి పరిస్థితిలో 08554 -235603 ల్యాండ్ లైన్ నంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులకు ప్రాంతాల వారీగా కేటాయించడం జరిగిందని డి యం హెచ్ ఓ తెలిపారు.మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యందు ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# మహిళల భద్రత, రక్షణకు శక్తియాప్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 30)**
ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి 2025 జనవరి నెల నుండి సెప్టెంబర్ 30 ఇప్పటివరకు జిల్లాలో 17,212 మంది శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని ఆపద సమయాలలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన శక్తి యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శక్తి టీమ్ పోలీసులను ఆదేశించారు.
ప్రతి మహిళ తమ ఫోనలో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుని, పోలీసుల సాయం పొందేలా చైతన్యపరచాలని సూచించారు. ఏదైనా ప్రమాదం తలెత్తితే యాప్ ఓపెన్ చేసి ఎస్ఓఎస్ బటనను నొక్కితే బాధితులు ఉన్న లోకేషనను పోలీసులు గుర్తించి, తక్షణమే స్పందిస్తారని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, శక్తి ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.
మహిళలకు పోలీసులు అత్యవసర సహాయం అందించేందుకు శక్తి యాప్ పనిచేస్తుందన్నారు.
శక్తి యాప్ 7993485111 నెంబర్ కు మహిళలు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్ స్పం దించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటారన్నారు.
జిల్లాలో మహిళల రక్షణ కోసం శక్తి టీములను ప్రత్యేకంగా







ఏర్పాటు చేశామన్నారు.
శక్తి టీములను జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ టీముతో సహా కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పరిధిలో మొత్తం 5 శక్తి టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక హాట్ స్పాట్లను గుర్తించి అక్కడ ఈ టీములు పనిచేస్తూ ఉంటాయన్నారు.
జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ముఖ్య కూడళ్లలో మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు.ఆపద సమయంలో శక్తి యాప్‌కు వచ్చే ఎస్ఓఎస్, డయల్ 112/100 కాల్స్‌తో సంఘటనా స్థలానికి ఈ టీమ్స్ వెళతాయన్నారు.
సమస్యను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతారన్నారు.
బాల్య వివాహాలు, ప్రేమ మోసాలు, సోషల్ మీడియా ప్రభావం ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన




కల్పిస్తున్నామన్నారు.
శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ లో కానీ , వాట్సప్ నెంబర్ 7993485111 నెంబర్లో కానీ సంప్రదించవచ్చన్నారు.
మహిళల పై నేరాలకు డయల్ 112, 181, 1098, సైబర్ నేరాల నివారణ కోసం డయల్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం కోసం సంప్రదించాలన్నారు.

# బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి.

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 30)**
దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో 7 మంది డిఎస్పీలు, 50 మంది సిఐ లు / ఆర్ ఐ లు, 59 మంది ఎస్సై లు / ఆర్ ఎస్సైలు , 95 మంది ఎఎస్సై / ఎఆర్ ఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు / ఎఆర్ హెడ్ కానిస్టేబుల్స్ , 200 మంది సివిల్ , ఎఆర్ కానిస్టేబుళ్ళు , 18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు , 90 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు.బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన




చర్యలు తీసుకుంటామన్నారు. బన్ని ఉత్సవం అనేది సంప్రదాయం, కర్రల సమరం కాదు, కర్రల సమరం అనేదే లేదు. అది అపోహ మాత్రమేనన్నారు. కర్రల సమరం, కర్రల సమరానికి సమాయత్తం అనే పదాలు మీడియాలో వాడకూడదని వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కొందరు సృష్టించినదే , జైత్రయాత్రలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం చేసే దానికి కర్రలతో వెళతారన్నారు. కొందరు వ్యక్తులు మనస్పర్ధలతో ఈవిధంగా కర్రలతో దాడులకు పాల్పడడం చేస్తున్నారన్నారు. అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నెరణికి , నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లేటప్పుడు మా గ్రామానికి విగ్రహాన్ని తీసుకెళ్తే వర్షాలు పడి , పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో ఈవిధంగా చేస్తారన్నారు. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట, అరికెర, ఎల్లార్తి, గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.
దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని మరియు అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు.
దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాము.
ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.
బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# సౌదీలో చిక్కుకున్న నిజాం...

## వారం రోజుల్లో అనంతపురానికి తీసుకొస్తాం.. -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

### ఆజాద్ నగర్ లోని నిజాం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ





**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):**
ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను వారం రోజుల్లో స్వస్థలానికి చేరుస్తామని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం రెండు నెలల క్రితం ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లారు. అక్కడ ఓ ఇంట్లో డ్రైవర్ గా చేరిన తర్వాత వేధింపులు మొదలయ్యాయి. ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీ లో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదనను వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి తనను రక్షించాలని వేడుకున్నారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి టిడిపి నాయకులతో కలసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిజాం సతీమణి రేష్మ కు ధైర్యం చెప్పారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో మాట్లాడారు. అయితే నిజాం ఎందుకు సౌదీకి వెళ్లారన్నా అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. గతంలో పదేళ్లపాటు సౌదీలో డ్రైవర్ గా పని చేసేవారని.. తిరిగి అనంతపురం వచ్చి ఇక్కడే ఉన్నారని తెలిపింది. ఇటీవల తమ కుమారుడికి కిడ్నీ ఆపరేషన్ చేయడం వలన 12 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయన్నారు. వీటిని తీర్చేందుకు మళ్లీ రెండు నెలల క్రితం ఆయన సౌదీకి వెళ్లినట్లు వివరించారు. ఈ సంఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వైద్య ఖర్చులకు అయిన సొమ్మును సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సొంత ఇల్లు కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిజాం ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో బిజీగా ఉన్నప్పటికీ తన కార్యాలయ సిబ్బందిని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే నారా లోకేష్ కార్యాలయ సిబ్బంది కూడా నిజాంతో మాట్లాడారని ఎమ్మెల్యే తెలిపారు. కచ్చితంగా అతన్ని వారం రోజుల్లోపు అనంతపురం తీసుకొస్తామని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌస్ మొద్దీన్, రాయల్ మధు, సరిపుటి రమణ, సుధాకర్ యాదవ్, నారాయణస్వామి యాదవ్, బొమ్మినేని శివ, తాజుద్దీన్,జనబలం బాబా, ఫిరోజ్ అహ్మద్, చేపల హరి, ఇస్మాయిల్, పూల భాష, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

**నందికొట్కూరు, సెప్టెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):**
విజయదశమి పర్వదినం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో ఘనంగా చేశారు. మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు రోడ్డులోని జమ్మి చెట్టు దగ్గర శమీ వృక్ష దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మంపై అధర్మంపై విజయాన్ని సూచించే ఈ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.




# గోడ కూలి తండ్రి, కొడుకు మృతి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 30,( రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు మండలంలోని గుడికల్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాత గోడ కూలి రేకుల షెడ్డుపై పడటంతో, డ్రైవర్ నాగరాజు (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆయన కుమారుడు లక్ష్మీనరసింహ (14) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు, వారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.





# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

## -ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 30,( రిపబ్లిక్ న్యూస్):**
గోనెగండ్ల మండలం గంజహళ్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిత్రపటానికి వారి నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టీ స్టాల్ చంద్రాను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 30,( రిపబ్లిక్ న్యూస్ )**
హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లోని అనారోగ్యతో బాధపడుతున్న టీ చంద్ర ని పరామర్శించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువ నాయకులు ఎర్రకోట పవన్ కళ్యాణ్ రెడ్డి ఈకార్యక్రమం లో కందనాతి వేణుగోపాల్ రెడ్డి, కడిమెట్ల నాగభూషణ్ రెడ్డి, గోనెగండ్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తిరుమల రెడ్డి, కడిమెట్ల తిమ్మప్ప ఆచారి, సిరాలదొడ్డి బడేసావు,మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్




**౨ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి**
ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 30, (రిపబ్లిక్ న్యూస్) నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన శ్రీశ్రీ బడేసాహెబ్ తాత దర్గాను దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులు మెరుగుపర్చడంతో పాటు ఊరి చెరువు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పత్తిని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com